


# ప్రేరేపించుట

**మూల వాక్యము:**

- **లూకా 23:2** ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయనమీద నేరము మోపసాగిరి.

ఒక వ్యక్తి గాని శక్తి గాని అది వరకు మనలో లేని ఒక కొత్త ఆలోచన పుట్టించి అది మంచిదైనా, చెడ్డదైనా దానిని ఆచరణలో పెట్టుటకు మాటి మాటికి దానిని గురించి ప్రస్తావిస్తూ, ప్రోత్సహిస్తూ ఉంటే ఆ ప్రకియను ప్రేరేపణ అని అంటాము.

యేసుక్రీస్తు పైన మోపబడిన నేరము ఇలాంటిదే. ఆయన ఏనాడు కైసరుకు పన్నియ్య వద్దని చెప్పలేదు, నేను రాజును అని చెప్పుకోలేదు కాని ఆయన ఇలాంటివి ప్రజలతో తరచూ మాట్లాడుతూ ప్రజలను తిరుగుబాటు దారులుగా చేస్తున్నాడని నేరము మోపారు.

మనము ఎవరితో/దేనితో ఎక్కువ సమయము గడుపుచున్నామో, అది తలిదండ్రులతోనైనా, అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు, స్నేహితులు అది ఎవరైనా వారి ద్వారా ప్రేరేపించబడే అవకాశాలు చాలా ఎక్కువుగా ఉంటాయి.

ఇప్పుడు పరిశుద్ధ గ్రంధములో ఎవరు మనల్ని ప్రేరేపించగలరు అన్న విషయాలు పరిశీలిద్దాం : -

## 1. భార్య ప్రేరేపించుట - యెజెబెలు రాణి ఆహాబు రాజును ప్రేరేపించుట[ నిర్దోషిని చంపుటకు]:

- **1 రాజులు 21:25** తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణచేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్ను తాను అమ్ముకొనిన అహాబువంటి వాడు ఎవ్వడును లేడు.

## 2. భర్త ⟺ భార్య ప్రేరేపించుట[ తండ్రిని పొలము అడుగుటకు] :

- **యెహోషువా 15:16-18**

కాలేబుకిర్యత్సేఫెరును పట్టుకొని దానిని కొల్లపెట్టిన వానికి నా కుమార్తెయైన అక్సాను ఇచ్చి పెండ్లిచేసెదనని చెప్పగా




కాలేబు సహోదరుడును కనజు కుమారుడునైన ఒత్నీయేలు దాని పట్టుకొనెను గనుక అతడు తన కుమార్తెయైన అక్సాను అతనికిచ్చి పెండ్లిచేసెను.

మరియు ఆమె తన పెనిమిటి యింటికి వచ్చినప్పుడు తన తండ్రిని ఒక పొలము అడుగుమని అతనిని ప్రేరేపించెను ఆమె గాడిదను దిగగా కాలేబు ఆమెను చూచినీకేమి కావలెనని . ఆమె నడిగెను.

**ఉదాహరణ: ఒత్నీయేలు అక్సాను ప్రేరేపించుట:**

- **న్యాయ 1:12-15** కాలేబుకిర్యత్సేఫెరును పట్టుకొని కొల్ల బెట్టువానికి నా కుమార్తెయైన అక్సాను ఇచ్చి పెండ్లిచేసెద నని చెప్పగా

  కాలేబు తమ్ముడైన కనజు కుమారుడగు ఒత్నీయేలు దాని పట్టుకొనెను గనుక కాలేబు తన కుమార్తె యైన అక్సాను అతనికిచ్చి పెండ్లి చేసెను.

  ఆమె తన పెనిమిటి యింట ప్రవేశించినప్పుడు తన తండ్రిని ఒక పొలము అడుగుటకు అతనిని ప్రేరేపించెనుఆమె గాడిదను దిగగా కాలేబునీకేమి కావలెనని యడిగెను .

  అందుకామెదీవెన దయ చేయుము; నాకు దక్షిణ భూమి ఇచ్చియున్నావు, నీటి మడుగులను కూడ నాకు దయ చేయుమనెనుఅప్పుడు కాలేబు ఆమెకు . మెరక మడుగులను పల్లపు మడుగులను ఇచ్చెను.

3. **తల్లి కుమార్తెను ప్రేరేపించుట[ప్రవక్తయైన యోహానును చంపుటకు]:**

   - **మత్తయి 14:7** అప్పుడామె తనతల్లిచేత ప్రేరేపింపబడినదై బాప్తిస్మ మిచ్చు యోహాను తలను ఇక్కడ పళ్లెములో పెట్టి నా కిప్పించుమని యడిగెను

4. **కుటుంబ సభ్యుల ప్రేరేపణ - విగ్రహారాధన చేయుటకు:**

   - **ద్వితీ 13:7** భూమియొక్క యీ కొన మొదలుకొని ఆ కొనవరకు నీకు సమీపముగా నుండినను నీకు దూరముగానుండినను, నీ చుట్టునుండు జనముల దేవ తలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్మని రహస్యముగా నిన్ను ప్రేరేపించిన యెడల

     వారి మాటకు సమ్మతింపకూడదు; వారిమాట వినకూడదు, వారిని కటాక్షింపకూడదు; వారియందు జాలి పడకూడదు, వారిని మాటుపరచకూడదు; అవశ్యముగా వారిని చంపవలెను.

- **ద్వితీ 13:13** పనికి మాలిన కొందరు మనుష్యులు నీ మధ్య లేచి, మీరు ఎరుగని యితర దేవతలను పూజింతము రండని తమ పుర నివాసులను ప్రేరేపించిరని నీవు వినినయెడల, నీవు ఆ సంగతిని శోధించి పరీక్షించి బాగుగా విచారింపవలెను.

**5. వ్యక్తి[నాయకుడు] ప్రజలను ప్రభుత్వము పై తిరుగుబాటు చేయుటకు ప్రేరేపించుట:**

- **అ. కా. 5:37** వానికి తరువాత జనసంఖ్య దినములలో గలిలయుడైన యూదా అను ఒకడు వచ్చి, ప్రజలను తనతో కూడ తిరుగుబాటుచేయ ప్రేరేపించెను; వాడుకూడ నశించెను, వానికి లోబడినవారందరును చెదరి పోయిరి.

**6. ప్రవక్త ప్రేరేపణ - యెహోవా మీద తిరుగుబాటు చేయుటకు:**

- **ద్వితీ 13:5** నీవు నడవవలెనని నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన మార్గములోనుండి నిన్ను తొలగించునట్లు ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించి దాస్యగృహములోనుండి మిమ్మును విడిపించిన మీ దేవు డైన యెహోవామీద తిరుగుబాటు చేయుటకు మిమ్మును ప్రేరేపించెను గనుక ఆ ప్రవక్త కేమి ఆ కలలు కనువాని కేమి మరణశిక్ష విధింపవలెను. అట్లు నీ మధ్యనుండి ఆ చెడుతనమును పరిహరింపవలెను.
- **యిర్మీయా 28:15,16** అంతట ప్రవక్తయైన యిర్మీయా ప్రవక్తయైన హనన్యాతో ఇట్లనెనుహనన్యా వినుము; యెహోవా నిన్ను పంపలేదు, ఈ ప్రజలను అబద్ధమును ఆశ్రయింపజేయుచున్నావు. కాగా యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడుభూమిమీద నుండి నేను నిన్ను కొట్టివేయుచున్నాను, యెహోవా మీద తిరుగుబాటుచేయుటకై నీవు జనులను ప్రేరేపించితివి గనుక ఈ సంవత్సరము నీవు మరణమౌదువు అని చెప్పెను.

**7. యాజకులు, పెద్దల ప్రేరేపణ[యేసుని సంహరించుటకు, బరబ్బను విడుదల చేయుటకు]:**

- **మత్తయి 27:20** ప్రధానయాజకులును పెద్దలును, బరబ్బను విడిపించుమని అడుగుటకును, యేసును సంహరించుటకును జనసమూహములను ప్రేరేపించిరి.

**8. రాజు ప్రేరేపణ:**

- **2 సమూయేలు 3:37** నేరు కుమారుడైన అబ్నేరును చంపుట రాజు ప్రేరేపణ వలన నైనది కాదని ఆ దినమున జనులందరికిని ఇశ్రాయేలు వారికందరికిని తెలియబడెను.

❖ **హిజ్కియా ప్రేరేపణ[దేవునిపైన ఆధారపడుటకు ప్రజలను ప్రేరేపించుట]:**

- **2 దిన 32:11,15** కరవుచేతను దాహముచేతను మిమ్మును చంపు టకైమన దేవుడైన యెహోవా అష్షూరురాజు చేతిలో నుండి మనలను విడిపించునని చెప్పి హిజ్కియా మిమ్మును ప్రేరేపించుచున్నాడు గదా?

  కాబట్టి యిప్పుడు హిజ్కియాచేత మీరు మోసపోకుడి, మీరు ఇట్టి ప్రేరేపణకు లోబడకుడి, అతని నమ్మకొనకుడి,యే జనుల దేవు డైనను ఏ రాజ్యపు దేవుడైనను తన జనులను నా చేతిలో నుండి గాని నా పితరుల చేతిలోనుండి గాని విడిపింపలేక పోగా, మీ దేవుడు నా చేతిలోనుండి మిమ్మును మొదలే విడిపింపలేక పోవునుగదా అనెను

❖ **అహష్వేరోషు రాజు - అంచెగాండ్రను ప్రేరేపించుట:**

- **ఎస్తేరు 8:14** రాజ నగరు పనికి పెంచబడిన బీజాశ్వములమీద నెక్కిన అంచె గాండ్రు రాజు మాటవలన ప్రేరేపింప బడి అతివేగముగా బయలుదేరిరి ఆ తాకీదు షూషను కోటలో . .ఇయ్యబడెను

**9. పాపుల ప్రేరేపణ[ప్రాణము తీయుటకు]:**

- **సామెతలు 1:10-16** నా కుమారుడా, పాపులు నిన్ను ప్రేరేపింపగా ఒప్పకుము.

  మాతోకూడ రమ్ము మనము ప్రాణముతీయుటకై పొంచియుందము నిర్దోషియైన యొకని పట్టుకొనుటకు దాగియుందము

  పాతాళము మనుష్యులను మింగివేయునట్లు వారిని జీవముతోనే మింగివేయుదము సమాధిలోనికి దిగువారు మింగబడునట్లు వారు పూర్ణ బలముతోనుండగా మనము వారిని మింగివేయు దము రమ్ము అని వారు చెప్పునప్పుడు ఒప్పకుము.

  పలువిధములైన మంచి సొత్తులు మనకు దొరుకును మన యిండ్లను దోపుడుసొమ్ముతో నింపుకొందము

  నీవు మాతో పాలివాడవై యుండుము మనకందరికిని సంచి ఒక్కటే యుండును అని వారు నీతో చెప్పుదురు .

  నా కుమారుడా, నీవు వారి మార్గమున పోకుము వారి త్రోవలయందు నడువకుండ నీ పాదము వెనుకకు తీసికొనుము.

కీడు చేయుటకై వారి పాదములు పరుగులెత్తును నరహత్య చేయుటకై వారు త్వరపడుచుందురు.




**10.** **అబద్ధమాడు ఆత్మ ప్రేరేపణ:**

- **1 రాజులు 22:21** అంతలో ఒక ఆత్మ యెదుటికి వచ్చి యెహోవా సన్నిధిని నిలువబడినేను అతనిని ప్రేరేపించెదననగా యెహోవాఏ ప్రకారము నీవతని ప్రేరేపించుదువని అతని నడిగెను.
- **2 దిన 18:21** అందుకు ఆ యాత్మనేను బయలుదేరి అతని ప్రవక్తలందరి నోటను అబద్ధములాడు ఆత్మగా ఉందునని చెప్పగా యెహోవా నీవు అతనిని ప్రేరేపించి జయింతువు, పోయి ఆ ప్రకారముగా చేయుమని సెలవిచ్చెను

**11.** **సాతాను ప్రేరేపణ - సాతాను దేవునిని ప్రేరేపించుట:**

- **యోబు 2:3** అందుకు యెహోవా నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడు తనము విసర్జించిన వాడు, భూమి మీద అతనివంటి వాడెవడును లేడు. నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు నీవు నన్ను ప్రేరేపించినను అతడు ఇంకను తన యథార్థతను వదలక నిలకడగా నున్నాడనగా

**అననీయ, సప్పీరా:**

- **అ. కా. 5:3** అప్పుడు పేతురు అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరి శుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయ మును ప్రేరేపించెను.?

**ఈ ప్రేరేపణ మిమ్మును పిలుచుచున్న వాని వలన కలిగినది కాదు:**

- **గలతీ 5:7,8** మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి; సత్యమునకు విధే యులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను?

  ఈ ప్రేరేపణ మిమ్మును పిలుచుచున్న వాని వలన కలుగలేదు.

**12.** **వాయు మండల అధిపతి ప్రేరేపించుట:**

- **ఎఫెసి 2:2** మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి.

**సాతానుడు చెడు చేయడానికి ప్రేరేపిస్తాడు చాలా సందర్భాలలో మనుషులు కూడా చెడు కొరకే ప్రేరేపిస్తారు కొన్ని సందర్భాలలో మాత్రమే మనుష్యులు మంచి కొరకు ప్రేరేపిస్తారు అని పై వచనములను బట్టి మనము గ్రహించాలి.**

**ఏ వ్యక్తి అయిన ఏదైన ఒక పని చేయాలంటే దానికి సంబంధిచిన ఆలోచన గాని ప్రేరేపణ గాని ఆ వ్యక్తిలో ఎక్కడ కలుగుతుందో వాక్యములో చూద్దాం ..**

**మనిషిలో ప్రేరేపించబడే ప్రాముఖ్యమైన భాగాలు??**

a. మనస్సు
b. హృదయము

## A. మనస్సు ప్రేరేపణ:

- **ఎజ్రా 1:5** అప్పుడు యూదా పెద్దలును, బెన్యామీనీయుల పెద్దలును, యాజకులును లేవీయులును ఎవరెవరి మనస్సును దేవుడు ప్రేరేపించెనో వారందరు వారితో కూడుకొని వచ్చి యెరూషలేములో ఉండు యెహోవా మందిరమును కట్టుటకు ప్రయాణమైరి.

## B. హృదయ ప్రేరేపణ - శూరులు సౌలు వెంట వెళ్లుట:

- **1 సమూయేలు 10:26** సౌలును గిబియాలోని తన ఇంటికి వెళ్లిపోయెను దేవునిచేత హృదయ . .ప్రేరేపణ నొందిన శూరులు అతని వెంట వెళ్లిరి

**ప్రత్యక్ష గుడారపు సేవ కొరకు:**

- **నిర్గమ 35:22** స్త్రీలుగాని పురుషులుగాని యెవరెవరి హృదయములు వారిని ప్రేరేపించెనో వారందరు యెహోవాకు బంగారు అర్పించిన ప్రతివాడును ముక్కరలను, పోగులను, ఉంగరములను తావళ ములను, సమస్తవిధమైన బంగారు వస్తువులనుతెచ్చిరి.

**దేవుడు,నిజమైన దైవ సేవకులు మరియు భక్తి గల విశ్వాసులు మంచి చేయడానికి మేలు చేయడానికి ప్రేరేపిస్తారు.**

## A. సేవకుల ప్రేరేపణ:

- **2 కొరింథీ 5:11** కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాముమేము దేవునికి ప్రత్యక్షపరచబడినవారము .; మీ మనస్సాక్షులకు కూడ ప్రత్యక్షపరచబడియున్నామని నమ్ముచున్నాను.

## B. యెహోవా ప్రేరేపణ:

- **యిర్మీయా 29:4** ఇశ్రాయేలు దేవుడును సైన్యముల కధి పతి యునగు యెహోవా తన ప్రేరేపణచేత బబులోనునకు చెరతీసికొని పోబడినవారికందరికి ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.
- **యిర్మీయా 20: 7** యెహోవా, **నీవు నన్ను ప్రేరేపింపగా నీ ప్రేరేపణకు లోబడితిని**; నీవు బలవంతముచేసి నన్ను గెలిచితివి, నేను దినమెల్ల నవ్వులపాలైతిని, అందరు నన్ను ఎగతాళి చేయుదురు.
- **1 సమూయేలు 26:19** రాజా నా యేలిన వాడా, నీ దాసుని మాటలు వినుము. నామీద పడవలెనని యెహోవా నిన్ను ప్రేరేపించినయెడల నైవేద్యము చేసి ఆయనను శాంతిపరచవచ్చును. అయితే నరులెవరైనను నిన్ను ప్రేరేపించిన యెడల వారు యెహోవా దృష్టికి శాపగ్రస్తులగుదురు. వారు-నీవు దేశమును విడిచి అన్య దేవతలను పూజించుమని నాతో చెప్పి యెహోవా స్వాస్థ్యమునకు హత్తుకొనకుండ నన్ను వెలివేయు చున్నారు.
- **2 సమూయేలు 24:1** ఇంకొకమారు యెహోవా కోపము ఇశ్రాయేలీ యులమీద రగులుకొనగా ఆయన దావీదును వారి మీదికి ప్రేరేపణచేసినీవు పోయి ఇశ్రాయేలువారిని యూదా వారిని లెక్కించుమని అతనికి ఆజ్ఞ ఇచ్చెను.
- **2 దిన 25:20** జనులు ఎదోమీయుల దేవతల యొద్ద విచారణ చేయుచు వచ్చిరి గనుక వారి శత్రువుల చేతికి వారు అప్పగింపబడునట్లు దేవుని ప్రేరణవలన అమజ్యా ఆ వర్తమానమును అంగీకరింపక పోయెను.
- **ఎజ్రా 1:1** పారసీకదేశపు రాజైన కోరెషు ఏలుబడిలో మొదటి సంవత్సరమందు యిర్మీయాద్వారా పలుకబడిన తన వాక్య మును నెరవేర్చుటకై యెహోవా పారసీకదేశపు రాజైన కోరెషు మనస్సును ప్రేరేపింపగా అతడు తన రాజ్యమం దంతట చాటింపుచేయించి వ్రాతమూలముగా ఇట్లు ప్రకటన చేయించెను .
- **రోమా 2:3** అట్టి కార్యములు చేయువారికి తీర్పు తీర్చుచు వాటినే చేయుచున్న మనుష్యుడా, నీవు దేవుని తీర్పు తప్పించు కొందువని అను కొందువా?

  లేదా, దేవుని అనుగ్రహము మారు మనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘ శాంతమును తృణీకరించుదువా?

- **2 థెస్స 3:5** దేవునియందలి ప్రేమయు క్రీస్తు చూపిన ఓర్పును మీకు కలుగునట్లు ప్రభువు మీ హృదయములను ప్రేరేపించును గాక.

**C. పరిశుద్ధాత్మ ప్రేరేపించుట:**

- **న్యాయా 14:6** యెహోవా ఆత్మ అతనిని ప్రేరేపింపగా అతనిచేతిలో ఏమియు లేకపోయినను, ఒకడు మేకపిల్లను చీల్చునట్లు అతడు దానిని చీల్చెను అతడు తాను చేసినది తన . .తండ్రితోనైనను తల్లితో నైనను చెప్పలేదు
- **జెకర్యా 7:12** ధర్మశాస్త్రమును, పూర్వికులైన ప్రవక్తల ద్వారా సైన్యములకు అధిపతియగు యెహోవా తన ఆత్మ ప్రేరేపణచేత తెలియజేసిన మాటలను, తాము వినకుండు నట్లు హృదయములను కురువిందమువలె కఠినపరచుకొనిరి గనుక సైన్యములకు అధిపతియగు యెహోవా యొద్దనుండి మహోగ్రత వారిమీదికి వచ్చెను.
- **అ. కా 6:10** **(స్తెఫను)**మాటలాడుటయందు అతడు అగపరచిన జ్ఞానమును అతనిని ప్రేరేపించిన ఆత్మను వారెదిరింపలేకపోయిరి.
- **2 పేతురు 1:21** ఏల యనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి.

**D. ఒకరిని చూచి ఇంకొకరు ప్రేరేపింపబడుట :**

- **2 కొరింథీ 9:2** మీ మనస్సు సిద్ధమై యున్నదని నేనెరుగుదును అందువలనసంవత్సరమునుండి . అకయ సిద్ధపడియున్నదని చెప్పి, నేను మిమ్మును గూర్చి మాసిదోనియ వారి యెదుట అతిశయపడుచున్నాను; మీ ఆసక్తిని చూచి అనేకులు ప్రేరేపింపబడిరి.




**దేవుడు, భక్తి గల దైవ సేవకులు మరియు భక్తి గల విశ్వాసులు మంచి చేయడానికి మేలు చేయడానికి ప్రేరేపిస్తున్నారని మనకు అర్ధమౌతుంది .**

**హెచ్చరిక:**

- **నువ్వు ఎవరి చేత ప్రేరేపించ బడుతున్నావు?**
- **మంచి కొరకు ప్రేరేపించ బడుతున్నావా?**
- **చెడు కొరకు ప్రేరేపించ బడుతున్నావా?**

**పరిశీలించుకోవాలని ప్రభువు పేరట మనవి చేయుచున్నాను. ప్రభువు కృప ఎల్లప్పుడు మీతో ఉండును గాక...... ఆమేన్.**